జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
మంగళవారం | 15 | ఏప్రిల్, 2025 | పేజీలు 10

# అంబేద్కర్ ఆచరణలు, ఆలోచనలు, ఆశయాలను మనందరం ఆచరణలోకి తేవాలి

నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి

ఘనంగా డా. బీఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** డా. బీఆర్. అంబెద్కర్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించడమే కాదు, వారి ఆలోచనలు, ఆచరణలు, ఆశయాలను మనం కొంత ఆచరణలోకి తేవడమే వారికి ఇచ్చే ఘనమైన నివాళి అని నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రం లో జరిగిన డా. బీఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకల్లో ఎమ్మెల్సీ, రాష్ట్ర హస్త కళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతిపెద్ద, అతిగొప్ప రాజ్యాంగాన్ని డా. బీఆర్. అంబేద్కర్ అందించారన్నారు. విద్యతోనే సమాజంలో గౌరవం, అన్ని సాధించవచ్చని అంబెద్కర్ చాటిచెప్పారన్నారు. డా. బీఆర్. అంబెద్కర్ ఆలోచనలు, జీవిత విశేషాలపై రీసెర్చ్ జరుగుతుందని, ఇది ప్రతి ఒక్క భారతీయుడు గర్వించదగ్గ విషయమని అన్నారు. యువత అంబెద్కర్ జీవిత చరిత్రను క్షుణ్ణంగా, లోతుగా అధ్యయనం చేయాలని ఆయన అన్నారు. సమాజంలో అనేక మార్పులు, పరిణామాలన్నింటికి సమాధానం డా. బీఆర్. అంబెద్కర్ ఆలోచన విధానమే ఇస్తుందని ఎమ్మెల్సీ అన్నారు. రాజ్యాంగం అందించిన రిజర్వేషన్ల ద్వారా, విద్య, ఉద్యోగపరంగా కల్పించిన అవకాశాలు భారత దేశాన్ని ఉన్నతంగా నిలిపాయన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచానికి మార్గదర్శనం అయిందని ఎమ్మెల్సీ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ మాట్లాడుతూ, తరతరాలు గుర్తుపెట్టుకోవాల్సిన మహోన్నత వ్యక్తిత్వం కల వ్యక్తి డా. బీఆర్. అంబెద్కర్ అన్నారు. అంబేద్కర్‌ను

- మిగతా 5లో

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

టిడబ్ల్యూజేఎఫ్ నేతలు శ్రీనివాస్ రెడ్డి, సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్ పిలుపు

వివరాలు 2లో

## నవభారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు అంబేద్కర్

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

ఈర్లపూడిలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి, పూలమాలతో నివాళులర్పించిన మంత్రి



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** అన్ని సమానత్వ నియమాన్ని అనుసరించడం ద్వారా భారత సమాజాన్ని పునర్నిర్మించాలని, నవ భారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు, సర్వ మానవాళి సమానత్వానికి కృషి చేసిన కారణజన్ముడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. హసోమవారం డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని మంత్రి, రఘునాధపాలెం మండలం ఈర్లపూడి గ్రామంలో ఏర్పాటు చేసిన డా. బిఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని అవిష్కరించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, అంబేద్కర్ సామాజిక సంస్కర్త, ఆర్థికవేత్త, రాజకీయవేత్త, ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానీయుడని కొనియాడారు. సమాజంలోని అణగారిన వర్గాలపై సామాజిక, కుల వివక్షను అంతం చేయడానికి నిరంతరం

-మిగతా 5లో

# భూ భారతి చట్టంతో నా జన్మ ధన్యం

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




వివరాలు 10లో

## ఖమ్మం అంబేద్కర్ సెంటర్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలో పాల్గొన్న తుమ్మల యుగంధర్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** రాజ్యాంగ నిర్మాత, సామాజిక సంస్కర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ తుమ్మల యుగంధర్,స్థానిక 42వ డివిజన్ కార్పొరేటర్ పాకలపాటి విజయ నిర్మల శేషగిరి కార్యకర్తలు, అభిమానులు ఈ వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సమాజంలో నిరుపేద, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు.

## అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు

రాష్ట్ర ప్రజలందరికీ డా భీమ్ రావ్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు.

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పిలుపు మేరకు ఖమ్మం పార్లమెంట్ పరిధి ఖమ్మం నగరంలో ఈరోజు బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు, కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ లత కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ మన రాజ్యాంగ నిర్మాత, మహానేత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి ఆయన జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాము అన్నారు. సమాజంలో సామాజిక సమానత్వం, ఆర్థిక న్యాయం, మరియు విద్యా ప్రాముఖ్యతను నొక్కిచెప్పిన ఆయన త్యాగాలు, తత్వాలు ప్రతి భారతీయుడికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయన్నారు. డా. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుచుకుంటూ, ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించడానికి అందరం కట్టుబడి ఉండాలి. ఈ రోజు మనం కేవలం ఆయన జీవితాన్ని జ్ఞాపకం చేసుకోవడం కాదు, ఆయన కలల భారతాన్ని నిర్మించడానికి నడుం బిగించు కోవాలి. అంబేద్కర్ జయంతి రోజున మనం అందరం సమానత్వం, సహనశీలత మరియు ఐక్యతకు పునఃఘర్షణ చేయాలన్నారు. అంబేద్కర్ గారు ఏదైతే ఈ దేశ అభివృద్ధి కొరకు అహర్నిశలు కష్టపడి నిమ్మజాతుల అభివృద్ధి కొరకు అనేక అంశాలను రాజ్యంగంలో పొందుపరిస్తే రాజకీయ పార్టీలు వాళ్ల ఓటు బ్యాంకు రాజకీయాల కొరకు వాటిని తుంగలో త్రొక్కి అనేక అక్రమాలకు పాల్పడ్డారు. కానీ గతంలో వాజ్ పాయ్ మరియు నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాల సాధన కోసం పనిచేశాయి చేస్తున్నాయి అని అన్నరు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు సన్నే ఉదయ్ ప్రతాప్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, మంద సరస్వతి, విజయ రెడ్డి, రుద్ర ప్రదీప్, పిల్లలమర్రి వెంకట్, అచటి కోటేశ్వర రావు, కందుల శ్రీ కృష్ణ, శ్యామ్,తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

## టిడబ్ల్యూజేఎఫ్ నేతలు శ్రీనివాస్ రెడ్డి, సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్ పిలుపు

**ఖమ్మం ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని టిడబ్ల్యూజేఎఫ్ నేతలు శ్రీనివాస్ రెడ్డి, సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, కూరాకుల గోపి, మాధవ్ చౌదరి, శ్రీనివాస్ లు పిలుపునిచ్చారు. సోమవారం సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కేంద్రంలోని జడ్పీ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ను భారత రాజ్యాంగ పితామహుడిగా పిలుస్తారని, ఏప్రిల్ 14న మహనీయుని జయంతిని దేశవ్యాప్తంగా జరుపుకుంటారని అన్నారు.. 1891లో మధ్యప్రదేశ్లోని మోవ్లో ప్రాంతంలో జన్మించిన డాక్టర్ అంబేద్కర్ ఒక న్యాయవాది, ఆర్థికవేత్త, సామాజిక సంస్కర్త, భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి. ఆయన భారత రాజ్యాంగాన్ని రూపొందించిన ముసాయిదా కమిటీకి చైర్మన్ గా ఉన్నారని వారు గుర్తు చేశారు.తన జీవితకాలంలో, అంబేద్కర్ దళితుల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు అని వారు ఆయన సేవలను కొనియాడారు. 1932లో పూనా ఒప్పందంపై సంతకం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని, ఇది దళితులకు శాసన సభలలో ప్రాతినిధ్యం వహించడానికి వీలు కల్పించిందని అన్నారు. అంబేద్కర్ జయంతిని అనేక భారతీయ రాష్ట్రాల్లో ప్రభుత్వ సెలవుదినంగా పాటిస్తారనీ, ర్యాలీలు,, సెమినార్లు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఘనంగా జరుగుతాయని వారన్నారు.. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ నేతలు జిల్లా నేతలు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, ఎస్ కే జానీ పాషా, కెవి, సాగర్, దిశా మూర్తి, అంజాద్, కెమెరామెన్లు అర్షద్, జాకీర్ , ఫయాజ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు..




**లివక్ఫ్ సవరణ చట్టం ను వెంటనేఉపసంహరించుకోవాలి : టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి**

వక్ఫ్ సవరణ చట్టం 2025 నుషౌ ఉపసంహరించుకోవాలని, రాజ్యాంగ విరుద్ధమైన ఈచట్టాన్ని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో పెట్టడం అత్యంత దురదృష్టకరం, ఎండోమెంట్ ,షౌరు ప్రబంధం కమిటీ, క్రైస్తవ మిషనరీలు, టీటీడీ, కాశీ బోర్డులకు వ్యతిరేకంగా బిల్లు రూపకల్పన జరిగిందని ఇది అశాస్త్రీయం అని విమర్శించారు. దేశంలో వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఈవిషయంలో పెద్ద తప్పిదం చేసిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి, ఆమోదింప చేసుకున్న వక్ఫ్ చట్ట సవరణ ముస్లిం సమాజంకు, దేశ రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి తీరని నష్టానికి గురి చేస్తోందని ఆయన దుయ్యబట్టారు. ఇతర మత ధార్మిక బోర్డులలో లేని విధంగా వక్ఫ్ సవరణ చట్టం ప్రకారంషౌక్ఫ్ బోర్డులో ముస్లిం మేతరులకు స్థానం కల్పించడం చట్టవిరుద్ధమని ఆయన విమర్శించారు. ఇది ఆర్టికల్ 14 , 25 26 29 కు వ్యతిరేకం అని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా లిమిటేషన్ ఆక్ట్ చేర్చడంను తప్పు పట్టారు. అనంతరం ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డు పిలుపునిచ్చిన ప్రకారం ఈ అంశంపై ప్రణాళికబద్ధంగా వివిధ రూపాలలో నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యం

**ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి**

**జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు**

**బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్**

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్**

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని ఎంపీ రామ సహాయ రఘురామారెడ్డి స్పష్టం చేశారు. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను సోమవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్ రాయల నాగేశ్వర్ రావు హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూలి దశాబ్దాలుగా.. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనకు, రాజ్యాంగ పరిరక్షణకు కేవలం కాంగ్రెస్సే కృషి చేస్తోంది. బీజేపీ, కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాతను కించపరిచారు. రాజ్యసభలో కేంద్ర హెూం శాఖ మంత్రి చిన్నచూపుతో వ్యవహరించారు. ఇంకా.. ఎన్ని ఆర్టికళ్లు మారుస్తారు..? ఇప్పటికే ఆర్టికల్ 83, 85, 172, 174 మార్చారు. ఆర్టికల్ 356 కూడా మార్చేసి.. పూర్తిగా రాజ్యాంగాన్ని రద్దు చేయాలని కుట్ర చేస్తున్నారు. గొప్ప ప్రజాస్వామ్యం, గణతంత్ర, లౌకిక రాజ్యంగా మన దేశం వికసించడంలో అంబేద్కర్ కృషి ఎనలేనిది. భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు.. రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రివర్గం పర్యవేక్షణలో ముమ్మరంగాపోరాడుతామన్నారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావులు మాట్లాడుతూలి ప్రపంచ మేధావి, ప్రముఖ భారతీయ న్యాయవాది, రాజ్యాంగ శిల్పి, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త. ఇతను అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు. అతను స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా అనేక సేవలు అందించిన గొప్ప నాయకుడని ఈ సందర్భంగా కొనియాడారు... ఈ దేశంలో స్వతంత్ర ఉద్యమంలో ఎందరో త్యాగాలు చేసి ఈ ఈ దేశాన్ని సాధించుకుంటే కొందరు స్వాతంత్ర్య సమరంలో



పాల్పంచుకోనోళ్లు అసలు దేశం కోసం పాటుపనోళ్ళు ఈరోజు దేశానికి ప్రపంచ దేశాలకు చూచిగా ఉన్న భారత రాజ్యాంగాన్ని రూపుమాపాలనే కుట్రలు పన్నుతున్న బిజెపి ప్రభుత్వాన్ని కచ్చితంగా ఎండగట్టాలి ప్రజలకు తెలియజేయాలి ప్రజలు తెలుసుకోవాలి అదే విధంగా భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తూ వేసిన బాటలో పయనించడమే మనంచ్చే ఘన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు టి పి సి సి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, ఎంపీ ఆఫీసు ఇంచార్జి కొప్పుల చంద్రశేఖర్,జిల్లా అనుబంధ సంఘ అద్యక్షులు దొబ్బల సౌజన్య సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, బొడ్డు బొందయ్య, మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా ఆర్టిఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,కార్పొరేటర్లు రాపర్తి శరత్,చామకూరి వెంకటనారాయణ, మలీదు వేంకటేశ్వరరావు,లకావత్ సైదులు నాయక్,మిక్కిలినేని మంజులనరేందర్, కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,రాష్ట్ర ఓబీసీ సెల్ నాయకులు హారికా నాయుడు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, గజ్జి సూర్యనారాయణ,కామా అశోక్,నాగండ్ల శ్రీనివాస్,ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోజెడ్ల సత్యనారాయణ, లింగాల రవి కుమార్, నగర ఐ ఎన్ టి యు సి అద్యక్షులు నరాల నరేష్, వెనిగండ్ల సత్యనారాయణ,షేక్ పాషా, ఉమ్మినేని కృష్ణ, విప్లవ కుమార్ పటేల్, మార్కెట్ ఐ ఎన్ టి యు సి అద్యక్షులు ఫజల్,శివరామ్, చంద్రిక,భవాని, లక్ష్మి, ప్రతిభా రెడ్డి,జ్యోతి రమాదేవి,దామా స్వరూప, పుష్ప ,జాని పర్వత శ్రీనివాస్, ఫరీద్ ఖాద్రి, మజీద్, సురేష్ నాయక్, సురేష్, ఖాదర్ బాబా, జాకీర్ హుస్సేన్,నరేంద్ర,దారమల్ల భాస్కర్, బండి నాగేశ్వరరావు,నారాయణ,దారమల్ల భాస్కర్, కలిమెల భద్రం, మల్లయ్య, పాషా, ఏపూరి మల్లిఖార్జునరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అందించిన మహనీయులు అంబేద్కర్

## అదనపు కలెక్టర్లు డా. శ్రీజ, శ్రీనివాస రెడ్డి

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్





**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి):** స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అందించిన మహనీయులు, నవ భారత నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ అని అదనపు కలెక్టర్లు డా. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు అన్నారు. సోమవారం డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని డా. బి.ఆర్. అంబేద్కర్ చౌరస్తాలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి అదనపు కలెక్టర్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బీఆర్. అంబేద్కర్ అని అన్నారు. సమాజంలో అంటరానితనం, బానిసత్వం, అస్పృశ్యతల నిర్మూలనకు, వివక్ష పై అలుపెరుగని పోరాటం చేసి, అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందని అన్నారు. అందరూ సమానంగా, ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు, రిజర్వేషన్లు, అన్ని వెనుకబడిన వర్గాలకు సమానత్వం రావడానికి ముఖ్య కారణం అంబేద్కర్ పోరాటమే అని తెలిపారు. అంటరానితనం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురైన అవమానాలను ఆయుధంగా మలచుకుని డా. బిఆర్. అంబేద్కర్ ప్రపంచ మేధావి అయ్యారని అన్నారు. ఒక్క రోజే కాదని ప్రతి రోజు ఆ మహనీయుని తలచుకోవాలని చెప్పారు. డా. బిఆర్. అంబేద్కర్ అడుగుజాడల్లో మనందరం నడవాల్సిన అవసరం ఉందని అన్నారు. సమాజంలో ఎవరికి ఎవరు తక్కువ కాదని సమతావాదాన్ని చాటి చెప్పిన మహా మేధావి అంబేద్కర్ అని తెలిపారు. ప్రజలు స్వేచ్ఛగా జీవించడానికి కావాల్సిన అన్ని హక్కులు రాజ్యాంగంలో పొందుపరిచారని అన్నారు. అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వారు కాదని, అందరి వారని, సామాజిక, ఆర్థిక రంగాలకు ఎన్నో సేవలు అందించారని, ఆర్బిఐ ఏర్పాటుకు మూలకారకులు అంబేద్కర్ అని తెలిపారు. అంబేద్కర్ జయంతి మనందరికి పెద్ద పండుగ అని, మహనీయుల సిద్ధాంతాలు నేటి తరాల వారు తెలుసుకోవాలని తెలిపారు. మానవాళికి దిశానిర్ధేశం చేసిన మహనీయుడు అని కొనియాడారు. మానవాళి జీవన మనుగడ ముందుకు సాగేందుకు ఆయన జీవితం ఆదర్శమని అన్నారు. డా. బిఆర్. అంబేద్కర్ ఆధునిక ప్రపంచానికి మార్గ నిర్దేశం చేశారని, బహుముఖ ప్రజ్ఞాశాలి అని, అన్ని రంగాలకు ఆరాధ్యుడని అన్నారు. సామాజిక రుగ్మతలను అనుభవించి భావితరాల భవిష్యత్తుకు రుగ్మతలు అడ్డుకారాదని హక్కులు కల్పించారని తెలిపారు. చదువే మార్పుకు మూలమని, ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకోవాలని చాటిచెప్పారన్నారు. బిఆర్. అంబేద్కర్ రచించి రాజ్యాంగం వల్లనే మనమంతా ప్రజాస్వామ్యంలో బలంగా నిలబడగలిగామన్నారు. అంతకుముందు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు డా. బీఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహనీయుని సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, డా. బీఆర్. అంబెద్కర్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ కొట్టే సుధాకర్, అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ, గౌరవ అధ్యక్షులు మట్టే గురుమూర్తి, నందిపాటి మనోహర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# భారత జాతి ముద్దుబిడ్డ అంబేద్కర్

**సత్తుపల్లి, ఏప్రియల్ 14 (ప్రజా జ్యోతి) :** భారత రాజ్యాంగ నిర్మాత, రాజనీతి కోవిదుడు,న్యాయ శాస్త్ర పారంగతుడు, పరిపాలన దాక్షకుడు,అశేష ప్రజాభిమానాన్ని కోరనున్న మహా మనిషి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు అన్నారు. సోమవారం ఆయన 134వ జయంతి సందర్భంగా పట్టణంలోని బస్టాండ్ ప్రాంతంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయులందరినీ ఏక రీతిగా ప్రేమించిన వాడు, దళిత ముద్దుబిడ్డ మాత్రమే కాదు,భారతజాతి ముద్దుబిడ్డ అణగారిన వర్గాల ఆశాజ్యోతి,హక్కుల నేత అంబేద్కర్ దేశంలో పేద, ధనిక తేడా లేకుండా అందరికీ ఓటు హక్కును తేవడం దగ్గరనుంచి,చట్టం ముందు,న్యాయం ముందు అందరూ సమానమే హక్కును దేశ పౌరులందరికీ రాజ్యాంగం ద్వారా ప్రసాదించిన మహనీయుడని అన్నారు. ఆ రోజుల్లోనే ఎన్నో పట్టాలు పొంది,లండన్ చదివినాడని తెలిపారు. ఈ రోజుల్లో ప్రతిఫలాలు పొందుతున్నారంటే అయిన పుణ్యమేనని ఆయన పెట్టిన భిక్షేనని అన్నారు. రాజ్యాంగాన్ని రచించి అందరికీ ఫలాన్ని అందజేస్తున్నారని చదువు కోసం ఎంతో కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరుకున్నా రన్నారు. భారతదేశంలో ప్రజాస్వామ్యం కోసం, మానవహక్కుల కోసం సాంప్రదాయాల పేరుతో అణిచివేతకు గురవుతున్న స్త్రీల,సమాన జీవనం కోసం ఎలాంటి పీడన,వివక్షణాలేని సమాజం కోసం రాజ్యాంగంలో ప్రతిష్టరీతిలో చట్టాలను పొందుపరిచి, ప్రశాంత జీవనం గడిపేందుకు బాటలు వేశారని తెలియజేశారు. అనంతరం జై బాబు,జై భీమ్,జై సంవిధాన్ అంటూ పట్టణంలో ప్లెక్సీ తో ర్యాలీ తీశారు. భారత రాజ్యాంగాన్ని సవరణ చేయడానికి ఎన్నో క్షుద్ర శక్తులు ప్రయత్నాలు చేస్తున్నారని,వాటిని మార్చితే మన బ్రతుకులు అగాధంలో పడతాయని అన్నారు. రాజ్యాంగంతోనే భారతదేశం సుభిక్షంగా ఉందని ప్రతి ఒక్కరు రాజ్యాంగ విషయంలో ఒక శక్తిగా మారి అడ్డుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చల్లగుండ్ల నరసింహారావు,గాదె చెన్నారావు,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,చల్లగుండ్ల కృష్ణయ్య,కమల్ పాషా, గఫార్,చారి,రఫీ,యూనిస్ గంధ్ర విజయ సారధి రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి, తోట సుజలా రాణి,టోపీ శ్రీను, కంటే నాగలక్ష్మి, భరత్ కుమార్,సందీప్ గౌడ్,షరీఫ్, రామారావు,కాంగ్రెస్ నాయకులు,అంబేద్కర్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# వాడ వాడన అంబేద్కర్ జయంతి వేడుకలు

**నేలకొండపల్లి, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :** భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్.బీ.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం వాడ, వాడన ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రవేట్ కార్యాలయాలలో చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, రమేష్, జెర్రిపోతుల సత్యనారాయణ, బచ్చలకూరి నాగరాజు, గుండా బ్రహ్మం, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన జయంతి వేడుకలలో నాగుబండి శ్రీనివాసరావు, వున్నం బ్రహ్మయ్య. కమదన ప్రవీణ్, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు. ఎంపీడీఓ. తహశీల్దార్ కార్యాలయాలలో జయంతి వేడుకలు నిర్వహించారు. మండలంలోని అంగన్వాడీ కేంద్రాలలో ఘనంగా చేపట్టారు.



# బిఆర్ అంబేద్కర్ వేడుకల్లో పాల్గొన్న జనసేన పార్టీ అధ్యక్షులు సచ్చు స్రవంత్ ఖన్నా

**రఘునాధపాలెం, (ప్రజా జ్యోతి) :** బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం పట్టణ, జడ్పీ సెంటర్ నందు.రఘునాధపాలెం మండల జనసేన పార్టీ అధ్యక్షులు సచ్చు స్రవంత్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూబడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది అంబేద్కర్ ఆశాయల కోసం జనసేన పార్టీ ఎప్పుడుకృషి చేసిందని తెలిపారు. న్యాయం, సమానత్వం, హక్కుల పరిరక్షణ కోసం అంబేద్కర్ మార్గదర్శనాని అనుసరిస్తూ దేశ ప్రజల హక్కులను కాపాడటానికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ మణికంఠ నగర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఫయాజ్ నగర కమిటీ సభ్యుడు వరప్రసాద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులు,యువత అంబేద్కర్ స్ఫూర్తితో సమస్యలపై పోరాడాలి

## డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్ పిలుపు

**రఘునాధపాలెం, (ప్రజా జ్యోతి) :** రాజ్యాంగ నిర్మాత డా,బి. ఆర్. అంబేద్కర్ 134వ జయంతి సంద్భంగా. డి వై ఎఫ్ ఐ. ఎస్ ఎఫ్ ఐ చిమ్మపుడి గ్రామ కమిటీల ఆధ్వర్యంలో గ్రామంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడుతూ. నాడు అంబేద్కర్ సమాజంలో కుల వ్యవస్థ పోవాలని,కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడారని,రాజ్యాంగ పరిషత్ చైర్మెన్ గా ఉండి రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన మహనీయుడు అంబేద్కర్, అన్ని ఆయన అన్నారు.కానీ నేటికీ సమాజంలో ఆ కుల వివక్షత తీవ్రంగా ఉందని,నేడు దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెంచిపోసిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అంబేద్కర్. రచించిన రాజ్యాంగం స్థానంలో నాడు అంబేద్కర్ కాల్చివేసిన మను స్మృతులను,మనుధర్మ శాస్త్ర నీ తీసుకొచ్చి రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నార నీ ఆయన విమర్శించారు.దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చాకే దళితులపై,అణగారిన వర్గాలపై దాడులు పెరిగిపోయాయని,బిజెపి నాయకులకు అంబేద్కర్ గురుంచి మాట్లాడే అర్హత లేదని ఆయన అన్నారు.నేడు దేశంలో కులం,మతం పేరుతో రెచ్చగొట్టి బిజెపి చేస్తున్న మతోన్మాద రాజకీయాలకు అతీతంగా అంబేద్కర్ స్ఫూర్తితో నేటి విద్యార్థులు,యువత పోరాడాలని ఆయన పిల్పునిచ్చారు.ఈ కార్యక్రమంలో డి.వై.యఫ్.ఐ,యస్.యఫ్. ఐ నాయకులు దొంతు. గణేష్, దశరధ. వీరబాబు, జోనెబోయిన. నవీన్,ే షక్. నాగుల్ మీరా, లింగసబోయిన. మనోజ్, లోకేష్, నాగరాజు, సుప్రియ తదతరులు పాల్గొన్నారు.



# నాణ్యమైన దంత సంరక్షణ సేవలు ప్రజలకు అందించాలి

### మాజీ ఎంపీ నామ

### లక్ష్మీ డెంటల్ కేర్ హాస్పిటల్ ప్రారంభించిన మాజీ ఎంపీ నామ

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక బిఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మానవతా దృక్పథానికి చిరునామా గా నిలిచే ఘటన ఇది. దశాబ్దకాలం క్రితం స్వర్గీయ చిత్తారి శ్రీ హరి అమ్మాయి అఖిల భవిష్యత్తు కోసం మాజీ ఎంపీ నామ చేసిన సహాయం నేడు ఒక గొప్ప విజయానికి మార్గం వేసింది. అప్పట్లో ఆ అమ్మాయిని డాక్టర్ చదివించాలన్న వారి నాన్న శ్రీహరి కోరిక, ఆయన కాలం చేసిన తర్వాత ఆయన కలను నెరవేర్చేందుకు ఆ అమ్మాయి చదువు ఖర్చులను నామ భరించారు. ఆమె బిడిఎస్ పూర్తిచేసే వరకు అండగా నిలిచారు. ఈ రోజు ఆమె ఒక డెంటల్ డాక్టర్గా, తన సొంతంగా తన భర్త డాక్టర్ రవి శంకర్ తో కలిసి ఖమ్మం కార్పొరేషన్ ఆదిత్య థియేటర్ రోడ్ లో లక్ష్మీ డెంటల్ కేర్ దంత వైద్యశాల స్థాపించగా, ఆ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ముఖ్య





అతిథిగా హాజరై డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం తో కలసి సోమవారం నాడు హాస్పిటల్ ప్రారంభోత్సవం చేశారు. హాస్పిటల్ నిర్వాహకులు నాణ్యమైన దంత సంరక్షణ సేవలు ప్రజలకు అందించాలని నామ సూచించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా గోసుల వీరాస్వామి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కర్నాటి క్రిష్ణ, కార్పొరేటర్లు దాదే అమృత, పల్లా రోజ్ లీనా, ఎస్.కె మక్బుల్ హాజరైనారు. డాక్టర్ అఖిల మాతృమూర్తి ఇందుమతి తన భర్త ఆశయాలకు అనుగుణంగా వారి అమ్మాయి చదువుకు సహకరించిన మాజీ ఎంపీ నామ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘటన యువతకు స్ఫూర్తిదాయకం. నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ స్థాపించిన నాటి నుండి ఎంతో మంది నిరుపేద పిల్లలకు నామ సహాయం ఒక దిక్సూచి. విద్య ద్వారా మార్పు సాధ్యమవుతుందన్న నామ నమ్మకానికి ఇది ఒక ప్రత్యక్ష ఉదాహరణ. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, బెల్లం వేణుగోపాల్, మాజీ జడ్పీటీసీ వరప్రసాద్, మోరంపూడి ప్రసాదరావు, మొండితోక జయకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, బాణాల వెంకటేశ్వర్లు, వీరాస్వామి, మాధవి, అప్పారావు, పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు గోనె సంచులు అందించడం లేదని రైతులు ఆగ్రహం

### ప్రతి రైతుకు సకాలంలో అందించాలి..

### కాంగ్రెస్ పార్టీ నాయకులు నారపోగు వెంకట్..

**తల్లాడ, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ సహకార సొసైటీ పరిధిలోని సన్నా, చిన్న కారు రైతులకు గోనె సంచులు ఇవ్వడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన తమకు పంట చేతికి వచ్చే సమయంలో వడ్లను అమ్మకానికి తీసుకెళ్తే గోన సంచులు ఇవ్వకుండా కార్యాలయాలు చుట్టూ తిప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని ఒక ప్రభుత్వ కార్యాలయాల్లో, భవనాల్లో నిల్వ ఉంచి రైతులకు గోనె సంచులు ఇవ్వాల్సి ఉండగా అధికారులు మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని రైతులు



ఆరోపిస్తున్నారు. ఓ బడా రైతుకు సంబంధించిన ఇంట్లో ధాన్యాన్ని ఉంచి కొంతమందికి మాత్రమే గోన సంచులను అందిస్తున్నారని ఆరోపిస్తున్నారు. సన్న, చిన్న కారు రైతులకు మాత్రం సంచులు ఇవ్వడం లేదని పేర్కొంటున్నారు. అకాల వర్షాలు వస్తున్నందున రైతులు గోనే సంచులు లేక పంటను కాపాడుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. అదేవిధంగా కొంతమంది సొసైటీ అధికారులు మిల్లర్లతో కుమ్మక్కై కమిషన్ల కోసం కటింగులు పేరుతో కింటాకు ఐదు నుంచి పది కిలోలు అడుగుతూ గ్రామాల్లో కాటాలు వేయకుండా కాలం గడుపుతున్నారన్నారు. అకాల వర్షం పడే అవకాశం ఉన్నందునా జిల్లా అధికారులు దృష్టి సారించాలన్నారు. లేని పక్షంలో రైతులందరూ రోడ్డు ఎక్కే పరిస్థితి ఉందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు కల్పించుకొని ప్రతి ఒక్క రైతులకు గోనెసంచులను సకాలంలో అందించాలని రైతులు కోరారు. తల్లాడ మండలంలోని సొసైటీ పరిధిలో ఉన్న రైతులకు సకాలంలో గోనెసంచులను అందించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నారపోగు వెంకట్ పేర్కొన్నారు. అకాల వర్షాలు వస్తున్నందునా రైతులకు ఇబ్బందులు కలగ క్కుండా సత్వరమే అందించాలన్నారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురాకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి రైతుల సమస్యలను పరిష్కరించాలని వెంకట్ అన్నారు.

# ప్రియుడుని హత్య చేసిన ప్రియురాలు అరెస్ట్

## రిమాండ్‌కు తరలింపు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం నగరంలోని నేతాజీ నగర్ ప్రాంతంలో నివాసం వుంటున్న మడికంటి లావణ్య 35 సం,, (స్వ గ్రామం రాఘవాపురం , చింతలపూడి మండలం ఏలూరు జిల్లా,ఆంధ్రప్రదేశ్ ) అనే మహిళ తన భర్త తో గొడవల వలన విడిపోయి ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో ఓ అపార్ట్ మెంట్ లో తన తండ్రి తో కలిసి ఉండేది. ఏడాది క్రితం లావణ్య వాళ్ళ తండ్రి మరణించారు. అప్పటికే కొసనా రవి ప్రసాద్ అనే వ్యక్తి ఆమె కు పరిచయం అయ్యి , ఇద్దరు కలిసి సత్తుపల్లి లో కిరాయికి రూమ్ తీసుకోని సహా జీవనం సాగిస్తున్నారు. గత 5 నెలల క్రితం ఖమ్మం నేతాజీ నగర్ కు వచ్చి ఇల్లు అద్దెకు తీసుకోని టైలరింగ్ పనులు చేస్తూ ఇద్దరు కలసి ఉంటున్నారు. ఇద్దరి మధ్య తరుచు గొడవలు జరుగుతున్నాయి. ఏప్రియల్ 6 వ తేదిన కొసనా రవి ప్రసాద్ సాయంత్రం పూట బాగా మద్యం త్రాగి వచ్చి అనుమానంతో లావణ్య తో గొడవ పడ్డాడు. సుమారు రాత్రి 7:00 నుండి 8:00 గంటల మధ్య ఇద్దరు బెడ్ రూమ్ లోనికి వెళ్లి పడుకున్నారు. అతను లావణ్య కుడి చెయ్యి పై గాట్టిగా కొరికాడు. అతని భాదలు తట్టుకోలేక అతన్ని చంపాలనే ఉదేశ్యంతో బనియన్ తో మెడ కు గట్టిగా బిగ్గించి ఊపిరి ఆడకుండా చేసి కాళ్ళ తో తన్నగా అతను క్రింద పడి చనిపోయినాడు.ఆదివారం నిందుతురాలును అరెస్ట్ చేసి కోర్ట్ లో హాజరు పర్చడం జరిగిందని ఇన్స్పెక్టర్ భానుప్రకాశ్ తెలిపారు.

# పద్మశ్రీ వనజీవి రామయ్యకి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక మొక్కల ప్రేమికుడు పద్మశ్రీ వనజీవి రామయ్యకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ రెడ్డిపల్లి గ్రామం నందు ఇంటికి వెళ్ళి రామయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రామయ్య ప్రకృతి ప్రేమికుడుగా కోటి మొక్కలు నాటి ఎందరికో ఆదర్శంగా నిలిచారని అందరికి ఆక్సీజన్ అందించే మొక్కలను నాటి ఆయనే మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమని వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్ధించారు.

## తహశీల్దార్ గా వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరణ



**నేలకొండపల్లి, ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి :** స్థానిక తహశీల్దార్ గా వి.వెంకటేశ్వర్లు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఇక్కడ పని చేసిన తహశీల్దార్ మాణిక్యరావు ను కలెక్టర్ కార్యాలయం కు ఆటాచ్ చేసిన విషయం విధితమే. అదే కలెక్టర్ కార్యాలయంలో ధరణి విభాగంలో సూపరిండెంట్ గా పని చేస్తున్న వి.వెంకటేశ్వర్లు ను నేలకొండపల్లి తహశీల్దార్ గా బదిలీ చేయటంతో ఆయన ఇక్కడ బాధ్యతలు స్వీకరించారు. బదిలీపై వెళ్తున్న మాణిక్యరావు నుంచి చార్జీ తీసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ ఇమ్రాన్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు ఆలస్యం మధుసూధన్రావు. బీ.రవి, రియల్టర్ల సంఘం నాయకులు గుండా బ్రహ్మం. జోగుపర్తి శ్రీనివాసరావు, అనంతు శేషగిరి, చిట్టెంశెట్టి వెంకటేష్, షేంషేర్, గోవింద్ తదితరులు నూతన తహశీల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

## ఏసోబు కుటుంబానికి కృష్ణార్జున్ యూత్ బియ్యం వితరణ

**తల్లాడ, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి న్యూస్) :** మండల పరిధిలోని స్థానిక పాత పినపాక గ్రామంలో గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కాంపాటి ఏసోబు నిరుపేద కుటుంబానికి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్ఫూర్తితో గ్రామ కృష్ణార్జున్ యూత్ అండ్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు చేయూతగా 25 కేజీల బియ్యాన్ని అందించి అండగా ఉంటామని భరోసాని కల్పించారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు కృష్ణార్జునరావు దంతెనపల్లి, పినపాక ఎంపీటీసీ తేళ్లపుట్ట మాధవి, యూత్ సభ్యులు తేళ్లపుట్ట కిరణ్, వెంకట్రావు, శబరినాథ్, నాగరాజు,లాలయ్య, ఎక్కిరాల పెద్ద నానయ్య, బాబు, చిన్న తిరుపతిరావు, తడికమళ్ల అనిల్, నాగరాజు దంతెనపల్లి పాల్గొన్నారు.



## పాండురంగపురంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు కార్పొరేటర్ దండ జ్యోతి రెడ్డి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగాలి 4 వ డివిజన్ కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నందు జయంతి ఉత్సవాలను ఘ నంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పాండురం గపురం స్థానిక వాసులు అద్మిట్కర్ వాదులు దళిత యోజన సంఘం నాయ కులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## అంబేద్కర్ ఆచరణలు, ఆలోచనలు, ఆశయాలను మనందరం ఆచరణలోకి తేవాలి

(మొదటి పేజీ తరువాయి)



ఆదర్శంగా తీసుకొని, ఆశయాలను తూ.చ. తప్పకుండా పాటించాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ కు రాజ్యాంగాన్ని అందించిన వ్యక్తి అని తెలిపారు. సమాజంలో అట్టడుగు వర్గాలను భాగస్వామ్యం చేసి, రాజ్యాంగ రచన చేశారన్నారు. కృషి ఫలితమే ఈరోజు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ అని చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నో కఠిన పరిస్థితులకు ఎదురొడ్డి మహోన్నతంగా ఎదిగిన వారు డా. బీఆర్. అంబేద్కర్ అని అన్నారు. ఆ రోజుల్లో ఉన్న అంటరానితనం, వివక్షలకు ఎదురీది, ఉన్నత చదువులు చదివారని, ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశ రాజ్యాంగ రచన చేశారని ఆయన తెలిపారు. డా. బిఆర్. అంబేద్కర్ చూపిన మార్గంలో పయ నిస్తూ, వారి ఆశయాలను, ఆలోచనలు మార్గదర్శకం చేసుకోవాలని అన్నారు. డా. బీఆర్. అంబేద్కర్ భవన్ ఆధునికీకరణ కు తన వంతు కృషి చేస్తానన్నారు. డా. బీఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరిం చుకుని కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, డా. బీఆర్. అంబెద్కర్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ కొట్టే సుధాకర్, అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ, గౌరవ అధ్యక్షులు మట్టే గురుమూర్తి, నందిపాటి మనోహర్, అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపాలెం మండలం వ్యాప్తంగా ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**రఘునాథపాలెం, (ప్రజా జ్యోతి) :** మండలం వ్యాప్తంగా పలు గ్రామం లో యువజన సంఘ ఆధ్వర్యంలో బీఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు ఘనంగా యువత అధిక సంఖ్యలో జై భీమ్ జై భీమ్ నిధానాలతో. మండలంలోని భారీ బైక్ ర్యాలీతో సోమవారం అంబేద్కర్ జయంతి వేడుకలనుస్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ ప్రజా సంఘాల పేరాబత్తిని ఉపేందర్,మంద బుచ్చిబాబు నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి సేవలను ప్రత్యేకంగా కొనియాడారు.



# అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారమే వ్యవస్థలు, హక్కులు అమలు..

## అన్నారుగూడెం అంబేద్కర్ జయంతి వేడుకల్లో తల్లాడ ఎస్సై కొండలరావు

**తల్లాడ, ఏప్రిల్ 14 ( ప్రజా జ్యోతి న్యూస్) :** భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తల్లాడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బి. కొండలరావు అన్నారు. సోమవారం ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో అంబేద్కర్ యువజన సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రపంచంలోనే భారత రాజ్యాంగం పెద్దదని, ఆ రాజ్యాంగం ప్రకారమే వ్యవస్థలన్నీ నడుస్తున్నాయని గుర్తు చేశారు. ఎంతో ముందుచూపుతో ఆలోచించి ఆనాడే రాజ్యాంగాన్ని రచించారని పేర్కొన్నారు. ఆ మహనీయుని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు ఆయన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎస్సైతో పాటు సెక్రెటరీ వెంకటేశ్వరావును శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు.



తొలుత అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, ముఠామేస్త్రి గొడ్ల కిసింది, గొడ్ల వెంకటరత్నం, ఇసనపల్లి శ్రీను, కృష్ణార్జునరావు, ఏ ఆర్ కానిస్టేబుల్ గొడ్ల సురేష్, కొత్తగూడెం బ్యాంక్ మేనేజర్ గొడ్ల మల్లయ్య, కొత్తపల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వీర నారీమణుల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతినివీరనారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం ఆ సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తొలుత అంబేద్కర్చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రిటైర్డ్ సీఐ పీ నాగయ్య , ఎల్ హెచ్ పి ఎస్ గౌరవ సలహాదారులు బి వీరన్న నాయక్ , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ బానోతు బద్రు నాయక్ లు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు భూక్య ఉపేంద్ర బాయి, బి. జ్యోతి, ఉపాధ్యక్షులు కే. స్పందన, విజయ లు మాట్లాడారు. ప్రతి సంవత్సరం అంబేద్కర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాల ద్వారా చిటపటాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించడంతో మన బాధ్యత తీరిపోదని అన్నారు. ప్రస్తుతం దేశంలో రాజ్యాంగానికి , ప్రజాస్వామ్యానికి విషమ పరిస్థితి ఏర్పడిందని , రాజ్యాంగ పరిరక్షణ కోసం సంఘటిత ఉద్యమాలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలకు భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులు భవిష్యత్ తరాలకు కూడా అందాలంటే మన రాజ్యాంగం మన



ప్రజాస్వామ్యం దేశంలో వర్ధిల్లే విధంగా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రమీల ,ఝాన్సీ ,దుర్గాభవాని ,పీ .లక్ష్మి ,కవిత,లలిత, శ్రీదేవి, కే.లక్ష్మీ, అమృత, సంధ్య, నాగలక్ష్మి రమణి, జ్యోతి , స్వాతి ,సుశీల ,లక్ష్మీబాయి ,రారా దేవి ,అన్నమ్మ ,విజయ భాయి ,చంద్రావతి ,రవీందర్ ,వీరన్న ,నాగేశ్వరరావు ,రవి తదితరులు పాల్గొన్నారు.

# నవభారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు అంబేద్కర్






(మొదటి పేజీ తరువాయి)

కృషి వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా, ఆ మహానుభావుడు ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. అన్ని వర్గాల సమానత్వానికి కృషి చేసిన కారణజన్ముడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని గుర్తుచేశారు. హ1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బీఆర్ అంబేద్కర్ దేశానికి తొలి న్యాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారని, తన పదవీకాలంలో సామాజిక, ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి వివిధ చట్టాలు, సంస్కరణలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. మన దేశంలోని అణగారిన వర్గాల ప్రజలకు విద్య యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం, వారి ఆర్థిక స్థితిని పెంచడం. భారతదేశం నుంచి కుల వ్యవస్థను నిర్మూలించడానికి “విద్య - ఉద్యమించు - సంఘటితం” అనే నినాదంతో ఆయన ఒక సామాజిక ఉద్యమాన్ని కూడా నడిపించారని తెలిపారు. అందరు మానవుల సమానత్వ నియమాన్ని అనుసరించడం ద్వారా భారత సమాజాన్ని పునర్నిర్మించాలని ఆయన కోరుకున్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అట్టడుగు వర్గాలకు అవకాశాల కోసం అంబేద్కర్ పేరిట నాలెడ్జ్ సెంటర్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. రాజీవ్ యువ శక్తి పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రజల హక్కుల కోసం అంబేద్కర్ చేసిన పోరాటం ప్రపంచానికి ఆదర్శమని, ఆయన ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటి చైర్మన్ హనుమంత రావు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించండి

### క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డికి వినతి

**కూసుమంచి, ఏప్రిల్ 14, (ప్రజా జ్యోతి) :** గ్రామస్థాయిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల మైన మాకు అనే సమస్యలు ఉన్నాయని,మా సమస్యలను రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలని కూసుమంచి మండలంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు కోరారు. సోమవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్లు మాట్లాడుతూ గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించటం తో పాటు ఎఫ్టీలుగా కన్వర్ట్ చేసి మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. మా న్యాయమైన సమస్యలను పరిష్కరించి మా కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. గత 2006 సంవత్సరం నుండి 20 సంవత్సరాలుగా గ్రామపంచాయతీ పరిధిలో గ్రామపంచాయతీ కార్యదర్శికి అసిస్టెంట్లుగా నియామకమైన ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామంలోని ఉపాధి కూలీలకు నిత్యం అందుబాటులో ఉంటూ కేవలం ఉపాధి హామీ పనులను కాకుండా ప్రభుత్వం చేపడుతున్న అన్ని రకాల సంక్షేమ కార్యక్రమాల అమలులో మా వంతుగా పనిచేస్తున్నామని తెలిపారు. గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న మమ్ములను, మా సేవలను గత ప్రభుత్వాలు గుర్తించకపోవడం చాలా బాధాకరమని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గత 2023 ఎన్నికల మేనిఫెస్టోలో మా ఫీల్డ్ అసిస్టెంట్కు పే స్కేల్ వర్తింపచేస్తూ వేతనాలు పెంచి మాకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కావున ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు నెరవేరుస్తూ మా న్యాయమైన సమస్యను పరిష్కరించడంతోపాటు గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే ఇప్పించగలరని కోరారు. 4779 సర్క్యులర్ ను రద్దుచేసి లిస్ట్ మూడు కింద తొలగించిన ఫీల్డ్ అసిస్టెంట్ల ను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు మాదాల ఉపేందర్ రావు, వి.రామారావు, డి.రామారావు తదితరులు పాల్గొన్నారు.



# మరణంలోనూ వీడని బంధం..!

### భార్య చనిపోయిన గంట వ్యవధి లోనే భర్త మృతి

### రామచంద్రాపురంలో ఆలుముకున్న విషాదచాయలు

**నేలకొండపల్లి, ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి :** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని రామచంద్రాపురం గ్రామంకు చెందిన బూధాటి హనుమరెడ్డి (81), యశోధ (76) లు వృద్ధ దంపతులు వీరికి ఒక కుమారుడు ఉన్నారు. సోమవారం యశోధ ఇంట్లో ప్రమాదవశాత్తు జారి కింద పడటంతో తలకు బలమైన గాయమైంది. దీంతో ఆమె ను ఖమ్మం లోని ఓ ప్రవేట్ హస్పిటల్ లో చేర్పించారు. చికిత్స పొందుతూ మృతి చెందింది. కాగా విషయం తెలుసుకున్న భర్త హనుమరెడ్డి కి గుండెపోటు కు గురైయ్యాడు. కుటుంబ సభ్యులు హస్పిటల్ లో చేర్పించారు. చికిత్స పొందుతూ గంట వ్యవధిలోనే మృతి చెందాడు. ఇన్నాళ్లు పాటు కలిసి ఉన్న దంపతులు ఒకే రోజు ఇరువురు మృతి చెందటంతో గ్రామంలో విషాయ చాయలు అలుముకున్నాయి. భార్యభర్తలు మరణం లోనూ ఒకటిగా ఉన్నారని...వీరి బంధం వీడదీయని అని పలువురు కొనియాడారు. మృతదేహాలను చూసేందుకు కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున వచ్చారు. భార్య భర్తల అంత్యక్రియలను కన్నీటి వీడ్కోలు మధ్య నిర్వహించారు.



## సీపీఐ సీనియర్ నాయకుడు బుచ్చయ్య మృతికి సంతాపం

**నేలకొండపల్లి, ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి :** మండల లోని భైరవునిపల్లి గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకుడు బాలిన బుచ్చయ్య (90) సోమవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్నాటి భాను ప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు, సిపిఐ సీనియర్ నాయకులు బాలిన పెద్ద నారాయణ, కనకబండి సీతారాములు,బాలిన చిన్న నారాయణ□. బుచ్చయ్య భౌతికకాయాన్ని కి అరుణ పతాకాన్ని కప్పి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు అయన పార్టీ కి చేసిన సెలవులను గుర్తు చేసుకున్నారు. ఎర్ర జెండా వీరాభిమాని అయిన బాలిన బుచ్చయ్య మృతి బాధాకరమని అన్నారు.నివాళులర్పించిన వారిలో మాజీ ఎంపిటిసి బోల్లం రామారావు, ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి మల్లేబోయిన ఉపేందర్, సిపిఐ గ్రామ శాఖ సహాయ కార్యదర్శి చుట్టూ వెంకన్న, గ్రామ సిపిఐ నాయకులు ముత్యాల వేంకటేశ్వర్లు, బాలిన అప్పారావు,చల్లా అప్పయ్య,బాలేబోయిన వేంకటేశ్వర్లు, చిలివేరు రేణుబాబు, బోమ్మ అంతయ్య,బోల్లం సత్యనారాయణ, బాలిన పాపారావు,ఆలేటి కాంతారావు, బాలిన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## వైభవంగా ముగిసిన అంకమ్మ జాతర..



**తల్లాడ, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి న్యూస్) :** తల్లాడ మండలం అన్నారు గూడెం గ్రామంలో గత ఐదు రోజులుగా జరుగుతున్న అంకమ్మ, మహాలక్ష్మి మ్మ, మద్దిరావమ్మల జాతర సోమవారంతో ముగిసింది. జాతర ఆఖరి రోజు కావడంతో అనేక ప్రాంతాల నుండి భక్తులు అత్యధికంగా పాల్గొనీ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు,అత్యధిక ప్రభలతో గ్రామ పుర వీధుల్లో ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. జాతరలో యాదవ సంఘం వారు తయారుచేసిన మేకపోట్టేలతో ప్రభ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది,ఈ ప్రభను దేవాలయ కమిటీ చైర్మన్, తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ప్రారంభించి భక్తులను ఉత్సాహపరిచారు. అంతేకాకుండా జాతరలో మూడవరోజు మహా అన్నదాన కార్యక్రమం జాతర కమిటీ నిర్వహించింది ఈ అన్నదాన కార్యక్రమాన్ని శ్రీ కొమరవెల్లి మల్లన్నస్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్,గోపిశెట్టి నాగేశ్వరావు లు దేవాలయ కమిటీ చైర్మన్, తల్లాడ మాజీ ఎంపీపీదొడ్డ శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభించారు. ఈ అన్నదానానికి సుమారు నాలుగు వేల మందికి పైగా పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్, తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, దేవాలయ కమిటీ సభ్యులు మారెళ్ళ దేవేందర్, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు,పేరసాని నరసింహారావు, దిరిశాల వెంకటయ్య,గోన వేలాద్రి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి తడిసిన ధాన్యం పరిశీలన



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఆదివారం నాటి అకాల వర్షానికి గాను ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తడిసిన ధాన్యం ను పరిశీలించి వెంటనే ధాన్యంను తరలించవలసినదిగా కలెక్టర్ (పౌ.స) ఖమ్మం ఆదేశాల ప్రకారం సోమవారం జిల్లా పౌరసరఫరాల అధికారి మరియు వారి బృందం తల్లాడ మండలంలోని తల్లాడ, గొల్లగూడెం, కిష్టాపురం, మల్సూరు తండా, రంగంబంజర్ మరియు కల్లూరు లోని చిన్న కోరుకోండి, లక్ష్మీపురం మరియు పుల్లయ్య బంజర కొనుగోలు కేంద్రాలను సందర్శించి సెంటర్ ఇంచార్జి లతో మాట్లాడి సమస్యలు తెలుసుకొని వెంటనే మిల్లర్స్ తో మాట్లాడి సమస్యలు పరిష్కరించడం జరిగింది.

## స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావుకు సన్మానం



**కల్లూరు, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :** ఖమ్మం జిల్లా ఎస్ బిఐ బ్యాంక్ ఎంప్లాయిస్ యస్సి,ఎస్టీ,బీసీ, మైనారిటీ,ఓసీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన మీటింగ్ కు వరక రామారావుని ఆహ్వానించారు.రాష్ట్ర స్థాయిలో స్ఫూర్తి ఫౌండేషన్ తరుపున చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ఉన్నత చదువులు చదువుతున్న పేద విద్యార్థులకు ఆర్థిక సహాయ , నిరు పేదవృద్ధులకు సహాయ సహకార కార్యక్రమాలను జిల్లా స్థాయిలో గమనించి,స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావుని సన్మానించారు.ఎస్ బిఐ బ్యాంకు ఎంప్లాయిస్ తరుపున ఫౌండేషన్ కు రూ. 10,000 చెక్ ను అందించారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్స్ సంతోష్ కుమార్,శ్రీనివాస్ రావు, ఎస్కె ఇబ్రహీం,కె వెంకటేశ్వర్లు, నందన్,కళ్యాణ్ కుమార్,ఎస్బిఐ బ్యాంకు వివిధ స్థాయిలో పనిచేస్తున్న ఉద్యోగస్తులు అందరు ఫౌండేషన్ వారు ఎటువంటి కార్యక్రమాలు చేపట్టినా మావంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు పొడిగించాలి

### ఏఐవైఎఫ్ పాలేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి



**నెలకొండపల్లి, ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి :** రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తు చేసుకునే గడువును పొడిగించాలని ఏఐవైఎఫ్ పాలేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నేలకొండపల్లి మండలం లోని కర్నాటి కృష్ణయ్య భవనం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు... ఆన్ లైన్ తలచిన సాంకేతిక సమస్యల వల్ల అర్హులైన అనేకమంది రేషన్ కార్డు లో పేరు లేక కుల,నివాస, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు పొందలేకపోయారని తెలిపారు. నిరుపేదలైన యువకులు దరఖాస్తు చేసుకోలేక సతమతమవుతున్నారని పేర్కొన్నారు.వీరికి అవకాశం కల్పించడానికి మరోసారి దరఖాస్తు చేసుకునే గడువును పోడిగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి పాలపాటి అశోక్, ఉపాధ్యక్షుడు ఆలేటి మహేష్, నాయకులు బాలిన కృష్ణంరాజు,పెద్దపాక నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్‌కు నామ, సండ్ర, కందాళ నివాళులు

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

## అంబేద్కర్ స్ఫూర్తితో కేసీఆర్ పదేళ్ల పాలన అందించారు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని బీ.ఆర్.యస్ పార్టీ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. భారత రాజ్యంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం నాడు ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయం లో అలానే జడ్పీ సెంటర్ నందు మరియు నాయుడు పేట లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి, కొండబాల కోటేశ్వరరావులతో కలిసి నామ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిందన్నారు. కేసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కొత్తగా నిర్మించిన సచివాలయానికి బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టడం తో పాటుగా 125 అడుగులతో ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన అంబేద్కర్ విగ్రహాన్ని హైదరాబాద్ లో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. అంబేద్కర్ ఆశయాలను బిఆర్ఎస్ ప్రభుత్వ పదేండ్ల పాలనలో కేసీఆర్ నిజం చేసి చూపించారని అంబేద్కర్ స్ఫూర్తి తో రైతులకు రైతుబంధు సహా దళిత, బీసీ, ఎస్టీ మైనారిటీ వర్గాలకు పలు పథకాలను అందించడం జరిగిందని తెలిపారు. 75 ఏండ్ల స్వతంత్ర భారత దేశంలో మొట్టమొదటిసారిగా దళితబంధు వంటి పలు విప్లవాత్మక పథకాలను అమలులోకి తెచ్చి దళిత వర్గాలను ప్రగతిపథంలో నడిపించేందుకు చేసిన కృషి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు దేశంలో మరెక్కడాలేని విధంగా అత్యధిక సంఖ్యలో తెలంగాణ రాష్ట్రంలో గురుకుల విద్యాసంస్థలను ఏర్పాటు చేశారని బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో దళిత బహుజన బిడ్డలకు ఉచిత విద్యను అందించి వారిని విద్యాధికులను చేసి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో విద్యా ఉపాధి రంగంలో ముందంజలో ఉండేటట్లు చేయడం జరిగిందని



స్పష్టం చేశారు. నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని కేసీఆర్ ఆదేశాల మేరకు 17వ లోక్ సభలో మాట్లాడడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, ముదిగొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, మాజీ జడ్పీటీసీ వర ప్రసాద్, సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ, బిచ్చాల తిరుమలరావు, తాళ్లూరి జీవన్, ముత్యాల వెంకటప్పారావు, తోట రామారావు, మోరంపూడి ప్రసాద్ రావు, బంక మల్లయ్య, కోటి అనంత రాములు, మొరం పాపారావు, మొండితోక జయకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, జర్పుల లక్ష్మణ్ నాయక్, మద్దెల విజయ్, ఉద్యమకారులు పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, కోడిరెక్క ఉమాశంకర్, బురాన్, నెమలికొండ వంశీ , నాయకులు మేకల ఉదయ్, పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, కృష్ణ రావు, జమీల్, షారుక్, పేరం వెంకటేశ్వర్లు, ఎస్.కే పాషా, అక్కినేపల్లి వెంకన్న, మట్ట వెంకటేశ్వరరావు, శీలం రవికుమార్, నారపాటి రమేష్, వెంపటి ఉపేందర్, గడ్డి కొప్పుల నాగరాజు, చుంచు నారాయణ, బానోత్ వీరన్న మరియు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజ్యాంగం వల్లే తెలంగాణ ఏర్పడింది

## మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్



**కారేపల్లి, ఏప్రిల్ 14, ప్రజాజ్యోతి :** మూడున్నర కోట్ల ప్రజల తెలంగాణ ఏర్పాటు కలను సాధ్యం చేసింది అంబేద్కర్ రాజ్యాంగమేననీ ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు,బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బానోత్ మదన్లాల్ అన్నారు.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సోమ వారం కారేపల్లిలోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల సంక్షేమం కోసం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చేసిన కృషిని మరువలేనిదన్నారు.దీర్ఘదృష్టితో దేశ భవిష్యత్తును ఊహించి, దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించి అంబేద్కర్ భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు.అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి ఉన్నం వీరేందర్, మాజీ రైతుబంధు కన్వీనర్ హనుమకొండ రమేష్. తెలంగాణ ఉద్యమ నాయకులు జడల వెంకటేశ్వర్లు,బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకుడు షేక్ గౌసుద్దీన్, నాయకులు భూక్య చందు నాయక్, దొంకెన రవీందర్,సోమందుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంపీడీవో, తహసిల్దార్, ఎస్ఐ

**తిరుమలాయపాలెం, 14 ఏప్రిల్, ప్రజా జ్యోతి :** తిరుమలయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎంపీడీవో ఎస్ కే సిలార్ సాహెబ్, తహసీల్దార్ జి సుధీర్, ఎస్సై కూచిపూడి జగదీష్ ఆవిష్కరించారు. తదుపరి సభను నిర్వహించారు ఈ సభకు కెవిపిఎస్ పాలేరు డివిజన్ కార్యదర్శి కొమ్ము శ్రీను అధ్యక్ష వహించారు. సభలో ఎంపీడీవో, ఎస్సై, ఎమ్మార్వో పాల్గొని ప్రసంగించారు. తరువాత కొమ్ము శ్రీను మాట్లాడుతూ అంబేద్కర్ ఎంతో కష్టపడి చదివి అనేక డిగ్రీలు పట్టాలు పొంది ఈ ప్రపంచంలోనే మేధావిగా గుర్తింపు పొందారని అంబేద్కర్ 18 గంటలు కష్టపడి చదివి ఎవ్వరూ చదవని చదువులు చదివిన మహనీయుడని, ఈ యొక్క దేశంలో పౌరులకి ఓటు హక్కు కావాలని, ప్రజలందరికీ రిజర్వేషన్ సౌకర్యం కావాలని, భూములను జాతీయం చేయాలని, కార్మికుల హక్కుల కోసం అనేక చట్టాలు చేసి ఇవాళ భారత రాజ్యాంగ నిర్మాతగా నిలిచారని, ఆయన చూపిన బాటలో అందరం పయనించాలని వారు కొనియాడారు విగ్రహ దాత గౌతమీ విద్యాసంస్థల చైర్మన్ కాంపాటి బాబురావు, విగ్రహాన్ని దాతగా ఇచ్చారు, మండలంలో రెండు అంబేద్కర్ విగ్రహాలను ఒకే గ్రామంలో నిలబెట్టిన ఘనత ఒక కాంపాటి బాబురావుకే ఘనత దక్కుతుందని, కొమ్ము శ్రీను అన్నారు, ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ, డిటి నరసింహారావు, ఆర్ ఐ వీరయ్య, కెవిపిఎస్ రాష్ట్ర సభ్యులు పాపిట్ల సత్యనారాయణ, మండల అధ్యక్ష కార్యదర్శులు దాసరి మహేందర్, సోమపొంగు రాము, నాగాటి సురేష్, దొండేటి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ నాయకులు చింతిరాల నాగభూషణం, చామకూరి శ్రీనివాస్, చామకూరి నాగభూషణం, పప్పుల చిన్న ఉపేందర్, నిర్మల్రావు, కల్లూరి శరత్, సుందరయ్య, లెనిన్, చంద్రశేఖర్, రావూరి యాకయ్య, పరిక పల్లి శేఖర్, చామకూరు ఉపేందర్, సిపిఎం శాఖ కార్యదర్శి దొడ్డలింగ స్వామి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి

## వందమంది విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేసిన అర్వపల్లి శివకుమార్

## ముఖ్యఅతిథి టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం ప్రభుత్వ బాలికల కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు హాజరయ్యారు.జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ ఆదేశాల మేరకు డిఐఈఓ ఆధ్వర్యంలో ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ఉచిత ఈఏపిసెట్ కోచింగ్ అందిస్తున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా డిసిబి మేనేజర్, 30వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివకుమార్ 50 మంది బాలురు,50 మంది బాలికలకు ఉచితంగా నోట్ బుక్స్,పెన్నులు ఈ జీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చాలా ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులను ప్రోత్సహించారు.ఉచిత ఈఏపిసెట్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ర్యాంకులు పొందాలని డిఐఈఓ రవి బాబు అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కన్న




కలలను సహకారం చేయాలని అది విద్య తోనే సాధ్యమవుతుందని జిజెఎల్ఏ అధ్యక్షులు ప్రమీల అన్నారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అనుభవం,జ్ఞానం భావితరాల మనుగడ కోసమే అని ఇట్టి విషయాన్ని అర్థం చేసుకొని విద్యార్థులు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిజిఎల్ ఏ సెక్రటరీ నాగేశ్వరరావు అన్నారు.ఈ కార్యక్రమంలో జయప్రకాష్,అనిత, రామయ్య,టీజీవో జిల్లా కార్యదర్శి వేలాద్రి, కోశాధికారి శేషు ప్రసాద్,కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, టిజీవో, టీఎన్జీవో సంఘ బాధ్యులు,ప్రాథమిక సభ్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# భారతరత్న డా:బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు

## ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు గల్లా సత్యనారాయణ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేశారు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చింతకాని మండల భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొండా గోపి ఆధ్వర్యంలో చింతకాని మెయిన్ సెంటర్లో ఉన్నటువంటి అంబేద్కర్ దగ్గరకి పూలదండ వేసి పాలాభిషేకం చేయడం జరిగింది. గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ అంబేద్కర్ జీవిత విధానం ప్రతి విద్యార్థికి ఒక స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది. సమానత్వం, సమాజంలోని ప్రతి వ్యక్తికి గౌరవం, విద్య, హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిది.అంబేద్కర్ జయంతిని జ్ఞాపకంగా చేసుకుంటూ, మనమంతా సమానత్వాన్ని పాటించాలి, ఇతరుల హక్కులను గౌరవించాలి, మరియు భారతదేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు గారు, జిల్లా నాయకులు కోరిపల్లి శీను , అనగాని రామారావు, మాజీ మండల అధ్యక్షుడు ఆలస్యం వీరప్రసాద్, మోర్చా మండల అధ్యక్షులు చిర్రా నాగరాజు, యువమోర్చ మండల అధ్యక్షులు సత్తెనపల్లి గోప పాల్గొన్నారు.



# ప్రకృతి రక్షణలో వనజీవి రామయ్య పాత్ర చిరస్మరణీయం

## మాజీ ఎంపీ నామ

## వనజీవి రామయ్య కుటుంబానికి నామ పరామర్శ

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక పర్యావరణ పరిరక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన పద్మశ్రీ వనజీవి రామయ్య గత శనివారం పరమపదించిన విషయం విధితమే. ఈ సందర్భంగా సోమవారం నాడు బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వనజీవి స్వగ్రామం ఖమ్మం రూరల్ మండలం, రెడ్డిపల్లి గ్రామానికి వెళ్లి వారి భార్య జానమ్మ, కుటుంబ సభ్యులను నామ పరామర్శించి ధైర్యం గా ఉండాలని ఓదార్చారు. రామయ్య సేవలు అపూర్వమైనవని, ప్రకృతి రక్షణలో ఆయన పాత్ర చిరస్మరణీయమని నామ పేర్కొన్నారు. వనజీవి ఆశయాలను కొనసాగించేలా ప్రభుత్వం, సమాజం కలసి ముందడుగు వేయాలని ఆయన ఆకాంక్షించారు. రామయ్య గారి జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు. నామ వెంట స్థానిక నాయకులు, సన్నిహితులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వనజీవి రామయ్య గారి సేవలు స్మరించుకున్నారు.పలు కుటుంబాలకు నామ, సంద్ర పరామర్శ ఖమ్మం కార్పొరేషన్ శ్రీరామ్ హిల్స్ వాస్తవ్యులు సాయి వీడియోస్ అధినేత పాటిబండ్ల ప్రసాద్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడినారు. ఇట్టి విషయం తెలిసిన నామ వారి స్వగృహానికి వెళ్లి ప్రసాద్ ను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రసాద్ ను పరామర్శించిన వారిలో శ్రీరామ్ హిల్స్ ప్రెసిడెంట్ మనోహర్, కార్యదర్శి రాజేష్, సుజాత రెడ్డి, నంజాల పుల్లయ్య, అప్పారావు, అడపా రామనరసయ్య, వెంకటేశ్వర రావు, తూము ప్రసాద్ ఉన్నారు. ఆ తర్వాత ఇటీవల మృతి చెందిన ఖమ్మం జిల్లా సీపీఎం పార్టీ సీనియర్ నాయకుడు ఖమ్మం కార్పొరేషన్ శ్రీనివాస్ నగర్ వాస్తవ్యులు యర్రా శ్రీకాంత్ స్వగృహానికి మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ చిత్ర పటానికి పూలు వేసి నామ నివాళ్ళు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. శ్రీకాంత్ మంచి మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సంతాపం సానుభూతి తెలిపారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలం, పొన్నేకల్ గ్రామం లో గొడవర్తి గౌరమ్మ పెద్ద కర్మకు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, నామ సోదరుడు నామ కృష్ణయ్య తో కలిసి హాజరై గౌరమ్మ చిత్ర పటానికి పూలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా భర్త గొడవర్తి రామారావు, కుమారులు శ్రీనివాసరావు, నాగేశ్వరరావు ల తో పాటుగా కుటుంబ సభ్యులను పరామర్శించి గౌరమ్మ మృతి పట్ల తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. గొడవర్తి రామారావును ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో తాళ్లూరి జీవన్ కుమార్, ఖమ్మం రూరల్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, మాజీ జడ్పీటీసీ యండవల్లి వరప్రసాద్, నాయకులు మోరంపూడి ప్రసాద్ రావు, మొండితోక జైకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, వేముల వీరయ్య, ఇంటూరి శేఖర్, మల్లీడి వెంకన్న, కొండబాల వెంకన్న, బాణాల వెంకటేశ్వర్లు, బాలకృష్ణ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు తాళ్లూరు శ్రీనివాస్ చౌదరి, యర్రా రమేష్, రంజిత్, వజనపల్లి శ్రీనివాస్, పద్మనాభల వెంకన్న, కొడగంటి ఆంజనేయులు, కోలేటి నవీన్, సీతయ్య, సొసైటీ ఛైర్మన్ జర్పా ల లక్ష్మణ్, శీలం రవి, మేకల ఉదయ్, అకినేపల్లి వెంకన్న, సీతయ్య, పల్లెగూడెం పార్టీ గ్రామ అధ్యక్షుడు జడపుల వెంకటేష్, ఉపాధ్యక్షుడు దండగల యల్లయ్య, రెడ్డిపల్లి గ్రామ నాయకులు పల్లపు లక్ష్మయ్య, ఆలకుంట వెంకటేష్, పల్లపు రాము, పల్లపు య, ఎత్తరి రమణయ్య, వల్లపు రాము, దుంప బాబు,చెరుకుపల్లి నవీన్, నామ సేవ సమితి పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





## భూ భారతితో భూ సమస్యలకు పరిష్కారం

### ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**కారేపల్లి,ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి :** రైతులు,ప్రజల భూ సమస్యల పరిష్కారం, లావాదేవీలకు సులభమైన మార్గం చూపడమే ప్రధాన లక్ష్యంగా భూభారతి పోర్టల్ ఆవిష్కరణ జరిగిందని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు.బుధవారం సింగరేణి మండలంలోని రొట్టమాకిరేవు రైతు వేదికలో భూభారతి పోర్టల్ ఆవిష్కరణలో రైతులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని విన్నారు.ముందుగా వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ధరణి పోర్టల్లో ఇబ్బందులు పడ్డ తెలంగాణ ప్రజలకు,రైతులకు భూమి సమస్యలకు మార్గం చూపే సులభమైన పోర్టల్ భూభారతిని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని అన్నారు.ఈ పోర్టల్హా హా సులభమైన భాషలో అందరికీ అర్థమయ్యే రీతిలో ఉందన్నారు.భూములపై రాష్ట్ర ప్రజలకు, రైతాంగానికి భరోసా,భద్రత కల్పించడమే లక్ష్యంగా ఈ చట్టం రూపొందిందని,భూమి సమస్యలకు పూర్తిస్థాయిలో చెక్ పెట్టే విధంగా ఈ యాప్ ని రూపొందించారని అన్నారు.ఎలాంటి అవకతవకులకు తావియ్యకుండా ప్రతి ఒక్క సమాచారం రైతులకు చేరే విధంగా భూమిపై ఉన్న సర్వహక్కులకు యజమానే సూత్రధారిగా రూపొందించారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు,ప్రజలకు సుపరిపాలన అందించాలని లక్ష్యంతోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని,రేషన్ షాపులు సన్నబియ్యాన్ని పంపిణీ చేసి రేషన్ దందాకు అడ్డుకట్ట వేయడమే కాకుండా, బీద బడుగు పేదలకు సీఎం రేవంత్ రెడ్డి ఆసరాగా నిలిచారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్,కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల,ఇమ్మడి తిరుపతిరావు,రామ్మూర్తి నాయక్,సురేందర్ మణీయార్,అడ్డగోడ ఐలయ్య, కడియాల సుధాకర్, మేదరి టోనీ,భీముడు,ఎండి యాకూబ్ అలీ, రమేష్, సురేష్, మేదరి రాజా కాంగ్రెస్ కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాల దిశగా మోదీ పాలన

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి :** అంబేద్కర్ ఆశయాలు నేరవేర్చే దిశగా మోదీ పాలన సాగుతోందని తమిళనాడు సహాయ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బిజెపి దళిత మోర్చా ఖమ్మం జిల్లా కార్యదర్శి నల్లగట్టు ఉపేందర్, తిరుమలాయపాలెం బిజెపి మండల ఉపాధ్యక్షుడు ఇందూర్ మహేష్ అధ్యక్షతన బిజెపి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాకరవాయి ముత్యాలమ్మ సెంటర్లో ఏర్పాటు చేసిన సభలో పొంగులేటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ..అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తిగా ఈ దేశాన్ని ప్రధాని మోదీ మరింతగా ముందుకు తీసుకెళ్తున్నారని, ఆయన ఆశయాలు నేరవేర్చే దిశగా మోదీ పాలన సాగుతోందని చెప్పారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని, ఈ దేశంలో అంబేద్కర్ లక్ష్యాలు, ఆకాంక్ష నెరవేరాలని, అంబేద్కర్ స్ఫూర్తిని అందరూ గుండెల్లో నింపుకోవాలని అన్నారు. ఇక అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రజలందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బిజెపి మండల అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్ అధ్యక్షతన నూతనంగా పార్టీలో చేరిన వారికి బిజెపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవి కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి నరేందర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస్ రెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి నల్లగట్టు ప్రవీణ్, కుమార్, అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్ రెడ్డి, మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీను, యువమోర్చా అధ్యక్షులు గంట్ల లక్ష్మారెడ్డి, భూక్య వెంకటేష్, కొలికపొంగు మల్సూర్, గుండా గోవర్ధన్, మధుసూదన్ రెడ్డి, గంగరాజు, భానోత్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



## పెట్రోల్, గ్యాస్ ధరలు తగ్గించాలి




**పెనుబల్లి, ఏప్రిల్ 14, (ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ పెట్రోల్ ధరలు తగ్గించాలని సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో గ్యాస్ బండలతో నిరసన వ్యక్తం చేశారు. విఎం బంజర్ కేంద్రంలోనిహౌంబేద్కర్ సెంటర్లో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు మాట్లాడుతూ గ్యాస్ పెట్రోల్ ధరలను కేంద్ర ప్రభుత్వం విపరీతంగా పెంచిందని, ప్రపంచ మార్కెట్లో కురుడాయిల్ తగ్గిన కేంద్రం రెండు శాతం పన్ను విధించి మోపడం సిగ్గుచేటు అన్నారు.హోపేదలు వ్యవసాయ కార్మికులు రైతాంగంపై మోపుతున్న బారాలపై కేంద్ర ప్రభుత్వం పట్టనట్లువ్యవహరిస్తూ సంపన్న వర్గాలకు దోచిపెడుతుందని ఆరోపించారు. వ్యవసాయ రంగాల అభివృద్ధికి ఉపయోగపడే చట్టాలను, కార్మిక రంగానికి ఉపయోగపడే చట్టాలను కేంద్ర ప్రభుత్వం తొలగించి నియంతృతంగా వ్యవహరిస్తుందన్నారు. గ్యాస్ బండలు నిత్యవసర వస్తువులు ధరలు పెంచి, పేదలు సామాన్యుల ను తీవ్ర ఆర్థిక సంక్షోభంకు గురిచేస్తుందనిహోఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం కార్యదర్శి గాయం తిరుపతిరావు, మిట్టపల్లి నాగమణి, కండే సత్యం, కలకోట అప్పారావు, భూక్య ప్రసాదు, తడికమళ్ళ చిరంజీవి, తాండ్ర రాజేశ్వరరావు, తడికమళ్ళ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అందరివాడు అంబేద్కర్

### కూసుమంచి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**కూసుమంచి, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు ఆద్యుడని, అనేక సంస్కరణలకు రూపకల్పన చేశారని, అలాంటి అంబేద్కర్ అందరివాడు, ఆదర్శనీయుడని కూసుమంచి ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు కొనియాడారు. సోమవారం కూసుమంచి మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలను కూసుమంచి జర్నలిస్ట్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి జర్నలిస్టులందరూ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ చిత్రపటం దగ్గర కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు పెండ్ర అంజయ్య మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. నేటి యువత అంబేద్కర్ లాంటి మహనీయుల అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పెండ్ర అంజయ్య, కోశాధికారి గరిణె. నాగేశ్వరరావు, గౌరవ సలహాదారులు పందిరి వెంకటరెడ్డి, సారబుడ్ల గోవిందరెడ్డి, కార్యదర్శులు జల్లెపల్లి వెంకటేశ్వర్లు, మేడవరపు రాంబ్రహ్మం, సహాయ కార్యదర్శి ఇరుగు శ్రీనివాస్, కొలిక పొంగు సతీష్, ప్రచార కార్యదర్శి కొండా శ్రీనివాస్ రావు, పోశం నాగార్జున, సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ కొమ్ము వెంకటేష్, రాయబారపు రమేష్ తదితరులు హాజరైయ్యారు.



# పోలీసుల మనోభావాలను దెబ్బతీసేలా అసత్య ఆరోపణలు చేయడం సరికాదు : వైరా ఏసీపీ రహెమాన్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక జటపీట రవి అనే వ్యక్తి వద్ద ట్రాలీ డ్రైవర్ గా పని చేస్తున్న మల్లుపల్లి గ్రామానికి చెందిన వివాహితుడైన ఓరుసు నరసింహారావు 30 సం,, అనే వ్యక్తి ఓ మైనర్ బాలికను మాయ మాటలతో ఏప్రియల్ 8 న కిడ్నాప్ చేశారని బాలిక తల్లిదండ్రులు ఏప్రియల్ 10న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొణిజర్ల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందని వైరా ఏసీపీ రహెమన్ తెలిపారు. అప్పటికే సెలవు పై వెళ్లిన కొణిజర్ల ఎస్సై ఈరోజు తిరిగి విధులకు హాజరైయ్యారని తెలిపారు. ఈ నేపథ్యంలో సోమవారం బాలిక తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ కు వచ్చి బాలిక కిడ్నాప్ కేసులో రామనరసయ్య నగర్ కు చెందిన జటపీట రవి ప్రోద్బలంతోనే తన మోటార్ సైకిల్ ఇచ్చి కిడ్నాప్ కు సహకారింవారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కొణిజర్ల ఎస్సై జటపీట రవి కి ఫోన్ చేసి మైనర్ బాలిక కిడ్నాప్ కేసు విచారణలో భాగంగా పోలీస్ స్టేషన్ కు రావాలని సూచించారు. కిడ్నాప్ కేసుతో నాకు సంబంధం లేదని జటపీట రవి ఫోన్ కాల్ కాట్ చేశాడని తెలిపారు. ఓ మైనర్ బాలిక కిడ్నాప్ కేసు విచారణలో భాగంగా పోలీస్ స్టేషన్ రావాలని సూచించిన కొణిజర్ల ఎస్సై పై వేధిస్తున్నారంటూ.. అసత్య ఆరోపణలు చేస్తూ.... పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సోషల్ మీడియా వేదికగా వీడియో పోస్ట్ చేసి పోలీసుల మనోభావాలను దెబ్బతీసే విధంగా చేయడం సరికాదని అన్నారు. కిడ్నాప్ కేసును త్వరలోనే చేధించడం జరుగుతుందని, ఈ కేసులో ప్రత్యేక్షంగా, పరోక్షంగా సహకారించిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.


## స్వేచ్ఛ స్వాతంత్రం అందించిన మహనీయుడు డాక్టర్ బీఆర్అంబేద్కర్

### మండల తహసిల్దార్ జి సుధీర్



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి :** స్వేచ్ఛ స్వాతంత్రం అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మండల తహసిల్దార్ జి సుధీర్ అన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ మాట్లాడుతూ నవ భారత నిర్మాణంలో అంబేద్కర్ పోషించిన పాత్ర విశేషమైందన్నారు. సమాజంలో అంటరానితనం, బానిసత్వం, అస్పృశ్యతల నిర్మూలనకు, వివక్ష పై అలుపెరుగని పోరాటం చేసి, అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందని అన్నారు. అందరూ సమానంగా, ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు, రిజర్వేషన్లు, అన్ని వెనుకబడిన వర్గాలకు సమానత్వం రావడానికి ముఖ్య కారణం అంబేద్కర్ పోరాటమే అని తహసిల్దార్ అన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ సుధీర్, డిప్యూటీ తహసిల్దార్ నరసింహారావు, ఆర్ ఐ -1వీరయ్య , ఆర్ ఐ -2 లక్ష్మయ్య, వసీం సీనియర్ అసిస్టెంట్, రాధిక, సైదులు, శ్రీనివాస్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గురువమ్మ దేవతను దర్శించుకున్న ఎమ్మెల్యే రాందాస్



**కారేపల్లి,ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని పేరేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న గురువమ్మ దేవతని వైరా శాసనసభ్యులు మలోత్ రాందాస్ నాయక్ సోమవారం దర్శించుకున్నారు. అంగరంగ వైభవంగా జరుగుతున్న జాతర ఏర్పాట్లను పరిశీలించి సుముఖత వ్యక్తపరిచారు. అనంతరం జాతరలో కలియ తిరుగుతూ తినుబండారాలను సైతం కొన్నారు. గురువమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని, జాతరనీ పెద్ద ఎత్తున చేపట్టిన ఆలయ కమిటీకి అభినందనలు తెలిపారు. గురువమ్మాతల్లి ఆశీస్సులు మండల ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ఆ తల్లిని వేడుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అఖిలపక్ష ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 14, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలంలోని హస్నాబాద్ గ్రామంలో అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ అసమాన కుల వ్యవస్థపై తిరుగుబాటును ఎక్కుపెట్టి జీవితాంతం సమాజ మార్పుకు అంకితమైన మహనీయుడు మహారాష్ట్ర, రత్నగిరి జిల్లా, అంబాల అనే గ్రామంలో ఒక అంటరాని మహర్ కులంలో 135 సంవత్సరాల క్రితం పుట్టి పెరిగి ప్రాథమిక విద్య చదువుకునే రోజుల్లో అంటరానితనం, అవమానాలు అన్నిటిని ఎదుర్కొని, పట్టుదలగా అమెరికా, లండన్ లో చదువుకొని పదహారు డిగ్రీలు పూర్తి చేసి, తన తెలివితేటల్ని మేధస్సుని ఉపయోగించి, ఈ భారత దేశ ప్రజలను చైతన్యపరిచి, వారి తలరాతలను మార్చడంకు అహర్నిశలు కష్టపడి ఎన్నో హక్కులు సాధించి పెట్టి, సామాజిక విప్లవానికి నాంది పలికిన దర్శినికుడు వేల సంవత్సరాల నుండి అణిచివేత గురైన జాతులకు ఈ దేశ మూలవాసులకు భారత రాజ్యాంగం ద్వారా ఎన్నో హక్కులను చట్టబద్ధం చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపిన సామాజిక విప్లవకారుడు, ఈ భారత దేశ దిశను, దశను మార్చివేసిన ఘనత ఆయనకే చెందుతుంది ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సిద్ధాంతాలను ఆలోచనలను ఎందరో ముందుకు తీసుకెళ్తున్నారు. మూడు వేల సంవత్సరాల నుండి ఈ దేశంలో ఉన్నటువంటి కుల వ్యవస్థను ధ్వంసం చేయకుండా ఈ సమాజంలో మార్పు అంత ఈజీగా రాదని అందుకే తన జీవితాంతం కుల నిర్మూలన కోసం, దాని నిర్మూలించడం కోసం అనేక రచనలు చేసి తన మేధాశక్తితో లక్ష పేజీలు రాసినాడు, అనేక గ్రంథాలను ఈ సమాజానికి అందించిన గొప్ప మానవతావాది ఫిలాసఫర్ అంబేద్కర్. తన జీవితాంతం చేసిన కృషిని ఈనాటి సమాజం అర్థం చేసుకొని వాటిని పరిపూర్తి చేసే విధంగా కర్తవ్యం చేపట్టాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో హస్నాబాద్ గ్రామ కాంగ్రెస్ నాయకులు బండారు పాపిరెడ్డి, సీస్త యాదగిరి, ఎం శ్రీనివాసరావు, మాగి రాకేష్, మామిడాల ఉపేంద్ర, పిచ్చిరెడ్డి, మాగి వెంకన్న, క్రీడ రవి, యాతాకులు నాగేశ్వరావు, మాగి లక్ష్మయ్య, మాగి ఉప్పలయ్య, పల్లి శైలజ, అఖిలపక్ష పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అందరివాడు

### ఆర్డీవో రాజేంద్ర గౌడ్

### దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



**కల్లూరు, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :** పట్టణ కేంద్రంలో జాతీయ రహదారిపై అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘ నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ గొప్పతనాన్ని,చిన్నతనంలో తాను అనుభవించిన అంటరానితనాన్ని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికి విద్య గొప్పతనాన్ని అంబేద్కర్ తెలిపారని,సమాజంలో పురుషులతో పాటు మహిళలు కూడా సమాన హక్కులు కల్పించేలా కృషి చేశారని, ముఖ్యంగా ఓటు హక్కు దళితులు పొందటంలో అంబేద్కర్ కీలక పాత్ర పోషించాడని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్డీవో రాజేంద్ర గౌడ్ మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడని,ఆర్థిక వేత్త, రాజనీతిజ్ఞుడు,భారత రాజ్యాంగ రూపకర్త,ఈ శతాబ్దపు మహామేధావి డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ అని అన్నారు. బడుగు బలహీల వర్గల బతుకులు మార్చిన మహోన్నతుడని,రాజకీయంగా ఆర్థికంగా ఉద్యోగపరంగా అన్ని వర్గాల వారికి భరోసా కలిపించిన మహనీయుడనీ కొనియాడారు. డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ వెనకబడిన తరగతి వారికే కాదు యావత్ దేశానికీ దిశా నిర్దేశకులుగా ఉన్నారని అయన రాసిన రాజ్యాంగం వల్లనే మహిళా హక్కులు సాదికరామౌతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ కమిటీ,మానవ హక్కులు సంఘం,దళిత నాయకులు ఖమ్మంపాటి పుల్లారావు,రిటైర్డ్ ఆర్ సి ఓ మేకతొట్టి పుల్లయ్య,బొక్కా వెంకటేశ్వర్లు,సంగెపు రామకృష్ణ,ఆదూరి కిరణ్,యంగల వెంకటేశ్వర్లు,నల్లగట్ల కోటేశ్వరరావు,ఖమ్మంపాటి బాబూరావు,ఖమ్మంపాటి వీరస్వామి, కెవి,భాస్కర్ రావు,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్ రావు,మండలం కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యం బాబు, బాగం ప్రభాకర్ చౌదరి,పాపబత్తిని నగేష్,దామల రాజు,భైర్ల కాంతారావు,ఆళ్లకుంట నరసింహారావు,లింగనబోయిన పుల్లారావు,పెద్దబోయిన నరసింహారావు,తోట సుబ్బారావు,తమ్మిశెట్టి దుర్గారావు,పుల్లారావు,మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు ఎస్సి, ఎస్టీ,బీసీ,మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**కూసుమంచి, ఏప్రిల్ 14, (ప్రజా జ్యోతి)** భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ జయంతి వేడుకలు కూసుమంచి మండల పరిధిలోని నాకయకన్ గూడెం గ్రామ పాత ఎస్సీ కాలనీలోడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికిపూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాయకన్ గూడెం గ్రామ డీలర్ తిప్పర్తి సైదులుమాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడినప్పుడే అంబేద్కర్ ఆశయాలకు నెరవేరుతాయని ఆయన పేర్కొన్నారు. అంబేద్కర్ పేద కుటుంబంలో పుట్టి పట్టుదలతో స్వయంకృషితో ఉన్నత విద్యను అభ్యసించి దేశం మెచ్చిన మేధావిగా పేరు గడించి రాజ్యాంగం నిర్మించి బలహీన వర్గాలకు రిజర్వేషన్ ద్వారా ఉద్యోగాలు మరియు సంక్షేమ ఫలాలు అందే విధంగా కృషి చేశారని, ఆయన నిర్మించిన రాజ్యాంగం ద్వారానే ఇప్పుడు ఎంతోమంది పేదలు ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాలు సాధించి జీవనం కొనసాగిస్తున్నారని ఆయనతెలిపారు. ఈ కార్యక్రమంలో కిన్నెర వీరబాబు, కిన్నెర నగేష్, తిప్పర్తి . లచ్చయ్య, తప్పర్తి ఉమా, కెన్నెర వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

### బిజేపి జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి



**కూసుమంచి, ఏప్రిల్ 14, (ప్రజా జ్యోతి)** కూసుమంచి మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 134 వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించటం జరిగినది. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూప్రపంచంలో అత్యున్నత దృఢమైన రాజ్యాంగము తయారు చేసి, భారత దేశంను ప్రపంచ పటంలో అత్యంత శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దారు. భారతీయ జనతా పార్టీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగు ణంగా పనిచేస్తూ, భారత దేశం ను అభివృద్ధి పథంలో నడుపుతుంది. ప్రధాన మం త్రి నరేంద్ర మోడీ బడుగు బలహీనవర్గాలకు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ వారి ఉన్నతికి తోడ్పాటు అందిస్తూ, ప్రతి పేదవారు ఎవరూ ఆకలితో అలమటించే విధంగా ఉండకూడదు అని ఉచిత రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నారు. అదేవి ధంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ను పకడ్బందీగా అమలు చేస్తూ, సమాజంలో అసమానతలు రూపుమాతున్నారు. కుల వర్గ నిర్మూలనకు అవి శ్రాంతంగా కృషి చేసిన మహనీయులు భారతరత్న అవార్డు అందుకున్న గొప్ప తత్వవేత్త మన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వడ్డెంపూడి నరేష్, మంద చంద్రశేఖర్ గౌడ్, బద్దం వెంకటరెడ్డి, పిట్టల వేణు, ఆడేపు మధు, పట్టాభి పాల్గొని నివాళులు అర్పించారు.

# భూ భారతి చట్టంతో నా జన్మధన్యం

**కూసుమంచి, ఏప్రిల్ 14, (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రజల భూములకు పూర్తి భద్రత, భరోసా కల్పించే భూభారతి చట్టాన్ని ప్రజలకు అందించడంతో తన జన్మధన్యమైందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గత ప్రభుత్వ దొరల హయాంలో నాలుగు గోడల మధ్య నలుగురు కలసి రూపొందించిన 2020 రెవెన్యూ చట్టం- ధరణితో ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా పోయిందని, రెవెన్యూ వ్యవస్థ కూడా తెల్లవారు ఝామున దొరగారి మదిలో మెదిలిన ఆలోచనలకు అనుగుణంగా పరిగెత్తలేకపోయారు. అందరి గుండెల్లో రైళ్లు పరిగెత్తించే ఈ చట్టాన్ని స్వార్ధప్రయోజనాలకోసం ఉపయోగించుకోవడానికి గ్రామపరిపాలనాధికారుల వ్యవస్థను కూడా నాడు రద్దు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇతర సహచర మంత్రులు ఎంతో కృషి చేసి రూపొందించిన ఈ చట్టాన్ని అసెంబ్లీలో ప్రవేశపెడితే బి ఆర్ ఎస్ సభ్యులు ఏ విధంగా అపహాస్యం చేశారో, అడ్డుకోవడానికి ప్రయత్నించారో గమనించాలి. అయినా ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నేటితో నిలబెట్టుకున్నాం2020 రెవెన్యూ చట్టం మూడేళ్లలో ముగిసిపోగా, నేటి 2025 భూభారతి చట్టం వందేళ్లు వర్ధిల్లుతుంది. ఈ చట్టాన్ని సమర్ధవంతంగా ప్రజలకు అందించేందుకు గాను 4 జిల్లాల్లోని 4 మండలాలను పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేశాం. ఖమ్మం, మెహబూబ్‌నగర్, ములుగు, కామారెడ్డి జిల్లాలను ఎంపికచేశాం. అధికారులే ప్రజల వద్దకు వచ్చి సమస్యలు స్వీకరించి 15 రోజుల్లో పరిష్కరిస్తారు. ఈనెల 17 నుంచి కలెక్టర్లు రాష్ట్రంలో అన్ని మండలాల్లో ఈ చట్టంపై అవగాహనా సదస్సులు నిర్వహిస్తారు. రాష్ట్రంలో అన్నివర్గాల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకొని భేషిజాలకు పోకుండా అవసరమైన మార్పులు చేసి జూన్2 తేదీనాటికి సమగ్ర చట్టాన్ని ఉపయోగంలోకి తీసుకువస్తాం మే మొదటివారంలో రాష్ట్రంలో మిగిలిన 29 జిల్లాలలో ఒక్కో మండలాన్ని ప్రయోగాత్మకంగా ఎంపిక చేసి సమస్యలను స్వీకరించి భూభారతి చట్టాన్నిపటిష్టపరుస్తాం. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను సవరిస్తాం. దీనికోసం ఎమ్మార్వో స్థాయిలో అధికారుల బృందం పనిచేస్తుంది. చట్టాన్ని ప్రజల కోసం ఇందిరమ్మ ప్రభుత్వం రూపొందించినా దీనిని సమగ్రంగా ప్రజలకు అందించాల్సిన బాధ్యత అధికారులదే. పేద , దళిత, గిరిజనుల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వారికి ఎటువంటి అడ్డంకులు లేకుండా భూభారతిని అమలు చేయాలని అధికారులను కోరుతున్నామని ఆయన అన్నారు.

# కోట్లాదిమంది జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయులు

### భారతజాతి గర్వించదగిన మహోన్నత వ్యక్తి ఆదర్శప్రాయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

### కూసుమంచి మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**కూసుమంచి, ఏప్రిల్ 14, (ప్రజా జ్యోతి) :** కూసుమంచి మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను కూసుమంచి క్యాంప్ కార్యాలయం ఇంచార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కూసుమంచి మండల కేంద్రంలో డా. బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూసుమంచి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలోని అంటరానితన్నాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకెళ్లాలని సూచించారు. అనంతరం కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో డా. బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, డా. బి. ఆర్. అంబేద్కర్ అణగారిన వర్గాల ఆశ జ్యోతి అని, మనందరం ఇంతలా స్వేచ్ఛ గా జీవిస్తున్నాము అంటే అయన పెట్టిన బిక్షే అని ఎంతగానో కొనియాడారు. కార్యక్రమంలో కూసుమంచి క్యాంప్ కార్యాలయం ఇంచార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సి డి సి చైర్మన్. సూర్యనారాయణ రెడ్డి, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, నెలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సుధీర్ రెడ్డి ఉపేందర్, మండల అధ్యక్షుడు మట్టే. గురవయ్య, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సెట్ రామ్ నాయక్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొండ శ్రీనివాసరావు, మండల ఎస్సీ సెల్ మహిళా నాయకురాలు. దుంపల వసంత, నాయకులు మాదాసు. ఉపేందర్, మంకెన వాసు, భారీ వీరభద్రం, కంచర్ల జీవన్ రెడ్డి,వెంకట్ రెడ్డి, మోదుగు వీరభద్రం, రామారావు, రామ్ కుమార్, కోటేశ్వరరావు, రవి, నాగయ్య, ఉప్పయ్య, చాట్ల పరశురాం, చెన్ను. వెంకటరమణ, ఎన్ ఎస్ యు ఐ వెంకట్, దామోదర్, వెంకన్న, కొండ మైపాల్, వీరు, జనార్దన్ గౌడ్, విష్ణు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు. 2





## నగర పాలక సంస్థ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

### మున్సిపల్ కమిషనర్ అభిషేక అగస్త్య



**ఖమ్మం ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ అభిషేక అగస్త్య మున్సిపల్ సిబ్బందితో కలిసి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు అంబేద్కర్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం కుల వివక్షత ను నిర్మూలించడానికి ఎంతో కృషి చేశారు మనమందరం కూడా అదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశియా సాధనలో మనమంతా కలిసికట్టుగా ఉండాలి ఆయన జీవితం మనకు ఆదర్శం ఆయన రాసినటువంటి అనైలేషన్ ఆఫ్ క్యాస్ట్ పుస్తకం ప్రతి ఒక్కరు చదివి ఆయన అడుగుజాడల్లో నడవాలి అని కమిషనర్ గుర్తు చేసుకున్నారు.

## ప్రతీ ధరఖాస్తు కార్యాలయం లో అందించాలి



**నేలకొండపల్లి, ఏప్రిల్ 14 ప్రజా జ్యోతి :** రాజీవ్ యువ వికాసం పథకం కు సంబంధించిన ప్రతీ దరఖాస్తు ను మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లో సోమవారం పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఆన్లైన్ లో ధరఖాస్తు చేసుకున్న ప్రతీ దరఖాస్తుదారుడు జీరాక్స్ పత్రాలను కార్యాలయంలో అందించే బాధ్యత ను కార్యదర్శులు తీసుకోవాలని సూచించారు. గ్రామాల వారీగా దరఖాస్తులను పరిశీలించాలని సూచించారు. పత్రాలు తప్పులు లేకుండా క్షుణ్ణంగా పరిశీలించి ఆన్లైన్ లో నమోదు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల - పంచాయతీ అధికారి సి. హెచ్.శివ. పంచాయతీ కార్యదర్శులు బైరం. దినేష్ కుమార్. శీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మేలు చేసేందుకే "భూ భారతి" అమలు

### కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య



**కూసుమంచి, ఏప్రిల్ 14, (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యావత్తు రైతాంగానికి మేలు చేసేందుకే భూ భారతి పథకాన్ని అమలు చేస్తోందని కాంగ్రె స్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ధరణి పేరుతో రైతుల నడ్డివిరిచిందని, అసంబద్ధత పోర్టల్ తో రైతులను తీవ్ర ఇబ్బం దులకు గురిచేసిందన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా పని చేసే కాంగ్రెస్ ప్రభుత్వం, రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వ ర్యంలో భూ భారతి పథకాన్ని ప్రారంభించి, రైతుల పక్షాన నిలిచి తెలంగాణ చరిత్రలో ఒక మైలు రాయిని సృష్టించిందన్నారు. ఎంతో కష్టపడి తయారు చేసిన భూ భారతి ని సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ చేసిన "భూ భారతి" చరిత్ర తిరగరాయాలని. భూ భారతి ఉన్నంతకాలం రైతులకు మేలు చేసే విధంగా చరిత్రలో నిలిచిపోవాలని మనస్ఫూర్తిగా కొరుక్కుంటూ యావత్తు తెలంగాణ రైతుల పక్షాన, కాంగ్రెస్ పార్టీ పక్షాన సీఎం, పొంగులేటి కి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు.

## గాలివానకు గల్లంతైన రేకులు

**కల్లూరు, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) :** కల్లూరు మండలం రఘునాథ గూడెం గ్రామ పంచాయతీలోని ఆదివారం సాయంత్రం వచ్చిన గాలివాన బీభత్సం సృష్టించింది. గ్రామంలోని వంగల వెంకట్ నారాయణ,తన్నీరు వెంకటస్వామి గృహాలు అకాల వర్షానికి గాలికి ఇంటి పైకప్పు గాలిలో తేలి గల్లంతయిపోయిం ది. ఇంట్లో ఉన్న వస్తువులన్నీ ఆగమాగం అయ్యాయనీ,కొద్దిలో పెను ప్రమాదం తప్పిందని బాధితులు తెలియజేశారు.అసలే ఆర్థిక ఇబ్బందులతో సతబతమవుతుంటే అకాల వర్షానికి ఉన్న గూడు కాస్త చెదిరిపోయిందని వాపోయారు. అధికారులు స్పందించి ఆదుకోవాలని కోరుతున్నారు. గ్రామ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దంపతులు చరవాణి ద్వారా బాధితులను అధైర్యపడవద్దు ఆదుకుంటామని ధైర్యం చెప్పారు.



